# ★ ఖద్దరు బురఖా బూర్జువా

• సూరిశెట్టి సాంబశివరావు బాబ్జీ •

జగ్గయ్యా'

చిత్తం,

టయిమెంతయింది ?

అదే తెలీనండి.

అంటే—?

చూడ్డం రాదండి.

రాకపోతే మాలాంటి నాయకుల్నడిగి నేర్చుకోవాలి.

అలాగేనండి.

గడియారంచుట్టూ ఒకట్నుంచి పన్నెండు అంకెలుంటాయి చూశావా ?

నిజమేనండి.

అందులో చిన్నముల్లు యెన్నో అంకెమీద వుంటే అన్ని గంటలయిందన్నమాట.

మరయితే పెద్దముల్లు తెలకలిగానుగెద్దులాగా పందెం వేసుకున్నట్టు గబగబా తిరుగుతూ పారిపోతా దెందుకు బాబూ ?

అదొక సోషలిస్టులే, ఆ పెద్దముల్లే యెన్ని నిమషాలయిందో చూపిస్తుంది.

భలే, భలే, కుంపినీవాడి మాయ చేద్ద యిచ్చిత్రమేనండి.

చిన్నముల్లు మూడుమీద వుండి పెద్దముల్లు ఆరుమీద వుంటే మూడున్నరయిందన్నమాట.

అదుగదీ. యెంత జోరుగా చెప్పేసినారండి ఋవులు. అంతా కంఠోపాఠమే.

టయిము చెప్పడంలో మనతర్వాతేలే ! మరి నాయకత్వం అంటే మీదుమీదుగా వుందటోయ్?

ఈ కళ నేర్చుకుని యెన్నాళ్ళవుతుందండి ?

అబ్బో, యెక్కడ, పదిహేనేళ్ళక్రితంమాట.

మనం జస్టిస్‌పార్టీలో నాయకులంగా వుంటూన్నప్పుడు. దొరల్తో సావాసం వూరికే పోతుందా మరి ?

ఎట్టా పోతాదండీ ! వాళ్ళతో అప్పట్లో కలిసి తిరగబట్టే యీ రోజుకి కాంగ్రెసు పిలకగూడా పట్టుకుని ఆడించగలుగ తున్నారు.

మేం లేకపోతే కాంగ్రెసే లేదనుకో !

చిత్తం, తమలాంటి దేశభక్తులుండంవల్లనే గదండీ కాంగ్రెసు యీమాత్రమేనా బ్రతికుంది :

అన్నట్టు ఇవాళ కాంగ్రెసుమీటింగు వుందిగా. మరిచిపోయాను. చాకలాణ్ణి కనుక్కున్నావా ?

కనిపించిన చాకలోళ్ళందర్నీ అడిగేశానండి. బట్టకి రోజుకి రెండు రూపాయిలిస్తేనేగాని ఆ గాంధీదుస్తులు యెరువుకివ్వరంట.

రెండుగాదు, యెంతయినా యిద్దాం. రాష్ట్రనాయకులంతా వొస్తారు !

మరి మన బీరువాల్లో బట్టలు కుప్పలుకుప్పలుగా పడున్నాయి గందా, యెరువుకి కట్టుకెళ్ళే గతి మనకెందుకండీ ?

# వ్యాసకర్తలకు:

★

- రచనాభ్యాసంగానికి మీరు క్రొత్తవారే కావచ్చు. ఐనా లోకానికి తెలుపవలసిన కొన్ని క్రొత్త విషయాలు మీలో ఊరకలువేస్తూ వుండి వుంటాయి. కాబట్టి ఎట్టి సంకోచమూ లేకుండా ఉత్సాహంతో ప్రయత్నించి మీ రచన మాకు పంపండి. ఏమాత్రం బాగున్నా సవరించి ప్రచురించటానికే సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తాము.
- హాస్యప్రధానమైన వ్యాసాలకు ఆనందవాణి ప్రాధాన్యమిస్తుంది.
- తప్పనిసరి ఐతేకాని రచనలలో ఇంగ్లీషు పదాలు వాడకూడదు.
- వినోదము కలిగించే విజ్ఞానదాయకములు చిన్న చిన్న రచనలయితే వేగంగా ప్రకటింప వీలవుతుంది.
- క్రొత్త సమస్యలకు సంబంధించి, ప్రసాదమైన హాస్యధోరణిలో ఉంటే తప్ప పద్య వ్యాసములు పంపవద్దు.
- ప్రతి వ్యాసంతోనూ తగినన్ని పోస్టు బిళ్లలు పంపితేనే ప్రకటించే పక్షాన తెల్పడానికీ, నచ్చకపోతే వాపసు చేయటానికీ వీలవుతుంది. కార్డులు జతపర్చవద్దు.
- ప్రతివ్యాసంపైనూ వ్యాసకర్త పూర్తి చిరునామా ఉండాలి.
- సరసమయిన ఊహలు కల్పి, వినోదింపజేసే వ్యంగ్యచిత్రాలనుకూడ ప్రచురణకు పంపవచ్చు.
- రచనలు, చిత్రాలు వ్యక్తుల పేర గాక— 'ఆనందవాణి' సంపాదకునకు 12 తంబుశెట్టి వీథి, పోస్టుబాక్సు నం. 1583 మదరాసు-' అని వ్రాయాలి. లేకుంటే వ్యాసపరిశీలనము ఆలస్యము కావచ్చు.

—సంపాదకుడు

అవన్నీ యింట్లో వేసుకుని విదేశీబట్టలోయ్.

అవున్లెండి. యీ మధ్దికాలాన్నొచ్చిన కాంగ్రెసుకోసం ఆ సూట్లూ, కోట్లూ యే గంగలో కలిపేసుకుంటాం మరి!

అంతకీ యిలా అవసరంపడుతుందనే అయిదుజతల ఖద్దరుబట్టలు కుట్టించాను.

ఇంకెందుకండీ మరి?

ఒక జత పూర్తిగా మాసిపోయింది. మిగతా నాలుగుజతలూ మన దిక్కుమాలిన చాకలి పేరయ్యగాడు తీసికెళ్ళి యింకా తేవటం కనిపించదు.

ఆ పేరయ్యది యీ వూరుగూడా కాదండి. యేమో, వాడుగూడా సోషలిస్టయిపోనాడేమో!

ఆఁ—అలాచేస్తే పాతేస్తాను. చాకలి కారంలై సెన్సు మనచేతుల్లో వుంది!

అక్కడ నొక్కి పెట్టొచ్చులెండి.

అయితే మరి జగ్గయ్యా, బట్టల మాట?

మళ్ళీ ఎల్లానండి. ఎంతకో కొంతకి వేరమాడి అట్టుకొచ్చేస్తానండి.

ఆ వొచ్చేదార్లోను....ఇలారా, చెవులోమాట, మన కాంగ్రెసు శక్రట్రీ వున్నాడుగదూ, అతని బ్రాందీషాపులోకెళ్ళి నే నివ్వమన్నానని రెండు బాటిల్సు తీసుకురా.

బాటిల్సంటే బొట్లాలా బాబూ?

ఛీ, నీ మొహం. బ్రాందీబుడ్లోయ్.

కాంగ్రెసులో తాగ్గూడదుగామాల్నండి?

ఛా, పోనిద్దూ. సింగినాదం—విదేశీగుడ్డలొదిలేసి ఖద్దరుబట్టలు కట్టుకుంటున్నా మూడురంగులజండా యెగిరిస్తున్నాను. ఇంతకన్నా గొప్పత్యాగం చేసినవాళ్ళని చూపించుమను మన కాంగ్రెసులో? కాంగ్రెసు ప్రెసిడెంటు సయినంతమాత్రానికి నా అలవాటెలా వొదులుకుంటాను?

రైటేనండి, కాంగ్రెసు మంత్రులికే దిక్కులేనప్పుడు తమకేంలెండి.

నేనేగాని ప్రధానమంత్రినయితే యీ వ్యక్తిస్వాతంత్ర్యాన్ని ప్రజలందరికీ యిచ్చేస్తాను.

తమ చూపంతా ప్రజలమీదకేగదండీ.

టయిమవుతుంది, వేగం వెళ్ళిరావోయ్.

చిత్తం.